68
ARTS LIBRARY ASSOCIATION

పీఠిక.

ఆంధ్రభారతీనిలయము
APR 28 1911
చిత్రాడ గుంటూరుజిల్లా

బిడాలోపాఖ్యానము.

గీ. ధర్మమర్మమ్ములను దెల్పుతాతగారి, తోడఁదా నిట్లు పల్కె నిసుగుఁడు ధర్మ
రాజు "కృపఁదెల్పుమయ్య! మార్జాలమల్ల, పులికిగురువౌనొకాదొ యీయల్పచరిత.

గీ. ఎలుకలను బిల్లికిని గలయొల్లతార, తమ్యమును జెప్పితివిగదా! తాత! యింక
బిల్లికిని బెద్దపులికిని జెల్లుగురుత, గూర్చి తెల్పి నాడెందముకోర్కె దీర్పు.

క. పులికిన్ బిల్లికి బాంధవ, ములరు ననియుఁ బెద్దపులుల కలమార్జాలం
బులు మేనమామ లనియున్, దెలిపెన్ దమవిద్ద లనియుఁ దెలియఁగ నిందున్.

క. చెట్టెక్కు టొకటి దక్కఁగ, గుట్టెల్లన్ బిల్లి తెలిపి గురు వగుటన్నన్
బట్టి వధింపం బూనిన, పట్టునఁ జెట్టెక్కె తాను బ్రతికెనఁట! కటా!

గీ. ఇందు నిజమెంతయో కల్లయెంతయో మ, హాత్మ! విననెంతుఁ దెల్పవే! యనుచు వేఁడు
మనుమనిం గాంచి తాతగారనియె నిట్లు, చిఱునగవు నెమ్మొగమ్మునఁ దొరఁగుచుండ.

క. ఓవెఱ్ఱిమన్మఁడా! యెవ, రో వెఱ్ఱులు చెప్పుకొన్న నొప్పంగా కీ
వీవెఱఁగుపాట నమ్మితి, వే! విను మట్లేని దాని నేవివరింతున్.

క. ఖద్యోతముకడఁ దేజము, ఖద్యోతుఁడు దెచ్చికొనుట గల్గినచో నీ
విద్యాభ్యాసము నిజమగు!, నద్యన్సంశయనివృత్తి జను నిఁక నేనిన్.

ఉ. ఏవను నీవునమ్మటకు నంతయు యింతయు శంక గల్గెఁ బో
గా నొకగాథ దెల్పెద జగమ్మునఁ బిక్కటితుక్కుకల్పనల్
జ్ఞానులమానసంబుల నగాధములన్ జొరఁబాతియొక్కటన్
దానినిజంబెఱుంగమి వృథా విశయమ్ములపాలు చేసెడిన్.

క. ఎక్కడపులి యెక్కడపి, ల్లెక్కరణిని నమ్మవచ్చు నెవరు నొడివినన్
జక్కఁ బరిపన్నంగ మియ్యది, దిక్కరికిన్ దోమ యెందు దీటగునే.

ఉ. చారలు మేనముల్ సరిగొ సంగినయంత నె యేమి యౌను! మా
ర్జారము వ్యాఘ్రి పుట్టు లగు! జాతిగుణం బది యెడఁబాఁగు! న
వ్వారణరాజు దోమయును వారక తుండము లున్న వే యటం
చూరక యొక్కటే యనఁగ నొప్పునె యెవ్వరు నవ్వకుందురే.

గీ. సామ్యమే యొప్పునప్ప డోజ్జతికమెట్లు, తెలియ కెవ్వరుఁ జెప్పినఁ దెలివి లేని
చంటిపిల్లలు నయిన మసత్యమనరె!, యైన విను మొక్కగాథ భూపాలతిలక.

శ్రీరస్తు.

బిడాలోపాఖ్యానము.

—కథాప్రారంభము.—

క. కలదొక్క పెద్దపులి తి
ర్మల గుహలో వెంకటేశ్వర దయాధికతో
జ్వల పౌరుష భరితము మొక
ముల దొరయనంగ వనరాజ్యముం బాలించున్

క. దానికిం గల శూరత్వము
దానివిరోధులకు లేదు దాన ననూనం
బైన గరువంబుం జెందియు
మాని యుదాసీన గరిమమైనది తిరుగున్.

క. చాల విధంబుల దానిం
బోలంగల్గిన మఱొక్క పులి మిత్రంబై
పాలించెం దద్రాజ్యము
మేలంచుం మృగాలి వినుతిమిన్నులుముట్టన్.

క. ధవళగిరిం బెరుమాళ్లను
వ్యవహారము కల్గు నొక్క పండితసింహం
బు వసించుట విని యవి త
త్సవిధంబున నభ్యసించెం దద్విక్రమమున్.

చ. తిరుగుచు దేశముల్ మరల దేశికునొద్దకు వచ్చి తద్గతుల్
కఱచుచుం గొంతకాల మొసకంబు వహింపంగ నైజవిక్రమ
స్ఫురణకుం దోడుగా యశము పొంపిరి వోవంగ సింహవిక్రమ
స్ఫురణముం జూపసాగెం బులిజో డలరంగ వనంబులోపలన్.

చ. అది యెదురైన నో శరణమంచు వచించుట తప్పసింగమే
నెదిరినమాట దక్కదంట యేటికి రెండవ దానిపేరె పే
రెద పగులంగం జేయునంట యెల్ల మృగంబులు భీతిచే వశం
వదములుగాం జరించునంట వాని పురాకృత భాగ్యమెట్టిదో.

క. ఎదిరించిన జంతువులన్
విదలించుచు మదముపేర్మి విడువక యవి స
ర్వ దిగంతంబులఁ గల భూ
భృదిలామండలము తిరిగి పేర్వడి యుండెన్.

గీ. పెద్దపులులంచుఁ బ్రజలకుఁ భీతి పేరు
వలననే కాని వానిప్రవర్తనమున
లేదు, లేదని యెదిరి నిల్చిన మృగేంద్రు
మేని చెడు లేనిచో లేడియేని బ్రతుకు.

గీ. మఱుగు వెట్టక శౌర్యమర్మంబులెల్ల
నేమృగము వచ్చి సేవించెనేని నుడువఁ
గంకణముఁ గట్టుకొనియె నిశ్శంక నవి గ్ర
హింపనేరని చో వానికేమి లోటు.

క. పులి పిల్లలఁ జిందువ పి
ల్లలఁ గొన్నిఁటిఁ జేరఁదీసి లావున విద్వ
ద్గిలనంబున నవి తమయం
తలఁ గాఁ గావించి కడుఁ గృతార్థులఁ జేసెన్

గీ. ఏకలవ్యుండు - ద్రోణున కెట్టి శిష్యుఁ
డో యటులఁ గొన్ని పులిపిల్ల లుండునెంచు
తామ సహజపరాక్రమ ధామము లయి
యప్పులులె గురువులంచునుఁ జెప్పుకొనుచు.

క. పులులకుఁ దెలియుం బులి దో
ర్బల ఫణితి వచింపఁ జిందువలకేనియుఁ ద
ద్బలమున నొకింత యేసియుఁ
దెలియుంగా కన్యజాతి తెలియంగలదే.

మ. గురువై శిష్యులఁ జేరఁదీయునెడఁ దక్షుం జెయ్యువేల్లున్నఁ ద
గ్పర బుదిం దిలకింపఁగా వలయు జెప్పందగ్గవాఁడో నా కా
దో రహస్యంబులు తెల్పియుం గలదో లేదో యంచు నావెంకన్

శ్వైర శార్దూల సమాయికం బెఱుఁగదీ చర్యాప్రకారంబులన్.

చ. బోటియల లోని మెల్కలను బొంచి గ్రహించెడుపట్ల మాతలన్
మఱచినచోఁ బరోఘుటముఁ నాశమొనర్చెడుపట్లఁ జూచినం
బఱచెడుపట్ల నెందును బ్రమాదముఁ జెందని లాఘవంబుఁ గ
న్పఱచెడు పిల్లివంగడమునం జనియించిన యొక్క కూనయున్.

క. విని పులి యొద్దం దద్గుణ
ములు నేర్చుకొనంగ దలఁపు వొడమి తనంతం
జనెఁ దిరుముల దరిని వసిం
చిన పులి దగ్గరకు నేరిచిన వినయమునన్.

మ. ఒడలెల్లం బలుచాఱలుండుటయు వాలోపాంత మందాని ముం
దడుగుల్ మోపుచుఁగూరుచుండుటయుమున్నా చిన్నముల్లంటఁ గ
న్పడు రంగుం దిలకించి మీసముల చందంబున్ విలోకించి వీ
డిడిపిల్లిం దనశాఖలోనిదనుచుం బ్రేమించె శార్దూలమున్.

మ. గురుశుశ్రూష యొనర్చు చేమరక తక్కుంగల్గు వన్యాళితోఁ
బరమానందముగాఁ జరించుచును దాత్పర్యంబునన్ విక్రమ
స్ఫురణం జూపెడు పట్లఁ దద్గతులు సంశోధింపఁగాఁ జూచుచున్
జరకాలంబుఁ బ్రవాసమున్ సలుపుచున్ సేవించె శార్దూలమున్

క. వనమున మృగములు పులి క
ప్పన జేసిన మాంసముల్ల భక్షించుచు మె
క్కిన దానికిఁదగు మేనిం
గని యా వృషదంశు కార్శ్యము తెగబలిసెన్.

సీ. కదలకుండగఁ జాటుగాఁ బొంచియుండి మూ
షకశాలకులఁ బట్టి చంపుటొకటి
తరుశాఖకలలోనఁ జరియించుచుండునూ
నరవిల్లులను బట్టి చంపుటొకటి
కదలిపోవంగ రెక్కలు రాక పలవించు
చంటిపిట్టల బట్టి చంపుటొకటి

తల్లిరోమడింక్షలో దాచియుంచిన తమ
జాతిపిల్లలఁ బట్టి చంపుటొకటి

గీ. అలవడన కాని పిల్లికి పులికిఁ గల్గు
చెయ్వులం దొక్కచైదియుఁ జేతగాక
యుండె మతిమంతులైన శిష్యులకు దక్క
గురుని విద్యావిశేషంబు కొఱుకఁబడునె.

గీ. ఎంతచెప్పిన గూర్చుండు టెగురుటాది
గాగలుగు దానిచేష్టలే కాని దాని
కంఠగర్జితమును శౌర్యగౌరవంబు
పట్టుపడఁబాయె పిల్లి పాపంబదేమొ.

గీ. ఎంతచూపిన శౌర్యమావంతయేని
పట్టుపడమిని మార్జారవంశమందు
పుట్టువందినపిల్ల కాబోలు శాఖ
లోనిదంచు భ్రమించితి నేనటంచు.

గీ. పిల్లిపిల్లను దరికిరావింపఁజేసి
యోబిడాలమ చనుమింక నోపినంత
యరసితివిగా మదీయశౌర్యంబు మదతి
శయముచూపగఁ జాలిన జాలకున్న.

గీ. నాకుగలశక్తి సంపద రాకయున్న
చేష్టలలరారె నవియ దేశికుప్రసాద
మనుచు చిఱుకానలకు బోయి యచట బ్రతుకు
మంచు బేరిమిమీర దీవించి మఱియు.

క. పులుల నెదుర్పకు మెందుం
బులులుండిన చోటు లరసి పోకుము పులి చే
ష్టల నెఱుఁగని వారలకడఁ
బులినంచుం జెప్పకొనుము పొమ్మని పనిచెన్.

ఉ. అంతట బిల్లిపిల్ల హృదయంబునఁ బొంగుచు సంతసంబునం
గంతులు వైచుచుండఁగ వనస్థలమార్గముఁ గొంతెఱింగి త
త్ప్రాంతిములం జెలంగు నొక బావురుపిల్లియు రూపుసేపునుం
గంతులు చూచి తోడగును గాయని స్నేహముఁ జేసె దానితోన్.

గీ. మార్దవము నాగరికతయు మాటనేర్పు
లేనివారింట నధికారమూను కంటె
మార్దవము నాగరికతయు మాటనేరు
పున్న వారింట దాసుఁడై యుంట మేలు.

క. తన తావున కేతెంచు న
దనమునఁ దన గురువు ప్రేమ దయవారన్ మం
తనమునఁ గఱపిన కఱదలు
మనువు వలెఁ జపించుచుండు మార్జాలంబున్.

శా. ఆలీలం జపియించుచున్ గురువచోవ్యాసక్తుఁడై యుంచు శా
ర్దూలావాసము గాని యొక్క వనమందుం గూడి క్రీడించుమా
ర్జాలద్వంద్వముఁ గాంచి తద్గహనభూజానీద్రహోమాత్యచూ
డాలంకారమణీశిలాక మదిపట్టన్ రాని మోదంబునన్.

చ. అటఁగి నృపాలరత్నము వనాంతికసీమకు వచ్చియున్న వ
బ్బురమగు రెండు బెబ్బులు లపూర్వము లింతకుమున్ను చూచియే
నెఱుఁగ భవద్భుజాబలవిజృంభణకుం దగు గుర్తుగాఁగ దే
వర కొని తేవలెం బురుజు వాకిలి వానికి నిల్లుకావలెన్.

గీ. పులుల నాడింప నేర్తు నేర్పున మహాత్మ
వావసరములయం దిష్టమైన యప్పు
డరసి దేవర యానంద మందవచ్చు
శౌర్యలక్షణ మిది ధరాజానులందు

గి. అంచు బోధించి వానిఁ బట్టించి కోట
దరికి రప్పించి గోపుర ద్వారమందు
వాని నాడించి సూపించి పంజరంబు

నందు నుంపించె నద్భుతంబంద నతఁడు:—

క. మూషక భుక్కుల సుకృత వి
శేషం బామంత్రి వరుని చిత్తం బునటుల్
ఘోషింపఁజేసెఁగాని మ
నీషి యతఁడు తారతమ్య మెఱుఁగకయున్నె.

సీ. ధరణీ మహేంద్రుఁడింతకు మున్ను శార్దూల
రూప చేష్టాదులెఱుంగఁ జేసె
తనర హాహా మాత్యరత్నము మీఁది విశ్వాస
మెఱిఁగియు నట్లు చేయించెనేమొ
కొలఁది వారల నేని గొప్ప వారలఁ జేయు
ఘనుల యౌదార్యప్రకార మేమొ
ఎలుక కన్నముల ప్రక్కలనుండఁ దగిన మూ
షక భుగర్భకముల సుకృత మేమొ

గీ. ఎవ్వ రేమన నౌ నిదమిద్ధ మనుచు
వాని కృత్యంబుఁ గని ధరా వల్లభుండు
మేలు మేలద్భుతంబని మెచ్చె నంత
పిల్లిజో డంతమంత్రి గర్విష్ఠమయ్యె.

గీ. పెద్దపులియొద్ద జదివిన సుద్ది మఱచె
మఱచెఁ దద్బోధితములయిన మాటలెల్ల
పెద్ద పులులెంత యనసాగె నద్దిరా! బి
డాలముల నెంత చేసె భూపాలసేవ.

క. సాగవు పులిమాటలు మా
భూగోపాలకుని యొద్దఁ బో యనుటయునుం
బైగాఁ బెబ్బులులకు మే
మేగురుపుల మంచు బొంకి మిడుకఁ దొడంగెన్,

క. ఈగర్వాలాపము లే
లాగునన్ విని తిరుమల పులియు గర్వం

బాగుండని యామడకున్
బైగా వినఁబడెను సింహనాదమొనర్చెన్.

క. గుండెలు నవియఁగ నవియు మ
త్తొండేమియుఁ బల్కకూరకుండెం భూపా
లుండును తెలిసెం బిల్లుల
బండారం బెల్లఁ బట్టఁ బయటికివచ్చెన్.

గీ. పులులనుచుఁ జెప్పఁ బిల్లిపిల్లలను గోట
బురుజు వాకిలి పంజరం బున వసింప
మదలయిననాడఁ దెలిసియుఁ బిదప వాని
వదల నదు నాశ్రితత్యాగ పాతకంబు.

ఆ. వె. జంబుకమ్ము లెన్ని శ్వానమ్ము లెన్ని కు
క్కుటము లెన్ని పందికొక్కు లెన్ని
మన దివాణమందుఁ దినుచుండ నివ్వడీ
రోతు యుగముతిండి యొక్క లెక్క.

క. అవియూరక తిను నియ్యవి
నవసన ధాన్యంపుగాదె చక్కటి నెలుకల్
దొవదొవ దొలంపఁగానీ
యవనుచు నవనీత చిత్తుఁడరసి రయమునన్.

గీ. పుడమితేఁడుంచెఁ బులిబోనిఁ బడకయుండ
జాటుగాఁ గోటలోన మార్జారములను
బులుల గొనితేరనగు భుజాబలము కలిగి
యును బిడాలార్భకులఁ జూచి యూరకుండె.

క. అమార్జాలంబులు నది
సమ్మానముకా తలంచి చాటుగఁ బులులం
గ్రిమ్మరఁ దొలుతటి కూతలె
ముమార్జటికిఁ గూయఁజొచ్చె ముమ్మర మెసఁగన్.

క. అరాకడ విని పులి గ

ర్జారావముచేత దిక్కుల ద్రువఁగ నఖిలం
గారాజు విని యొఁగ్రిమ్మర
ఘోరం బసమాన కటుకుం డిగె ననుచుఁ.

సీ. పిల్లి పిల్లలఁ బులిపిల్లలంచుఁ దలంచి
కోటలో నిడుకొన్న కొదువయొకటి
గొప్పరాచటికె మున్నప్పుడు పులుల లో
గొను నాసతీరని కొదువయొకటి
శక్తి చాలని దయ్యు జగడించు నాఖు భు
క్పోతద్వయము మీఁది రోఁతయొకటి
పొద్దు పొద్దునఁ బిల్లి మొగము కన్పడఁ గార్య
భంగమౌనను లోని భయమునొకటి

గీ. ధాత్రీధవుని చిత్తమందు మార్జాలములను
పులులబారిని బడవేయ బుద్ధిపుట్ట
జేయు వెనుదీయఁగాఁ జేయు జీలిహత్య
తగదనెడినీతి శ్రితపరిత్యాగభీతి.

సీ. ఆఖుభుక్పోతంబులని నెఱింగియు వానిఁ
బులులంచుఁజిత్త మొప్పకొనలేమి
గర్జించి దూఁకు వ్యాఘ్రంబుతోఁ బోరించు
టసమాన కష్టయంచంపలేమి
నూరకున్నాడేమి యుర్వీంద్రుఁడీరీతి
ననిలోకులనుమాట లరయలేమి
పులితోడఁబిల్లికిఁ బోరాటమింకొక
రీతినెన్నిటికి వారింపలేమి

గీ. శరణమనిపించి శార్దూల చరణములు బి
డాలముల చేత మ్రొక్కించి మేలుగూర్చి
పిల్లిపిల్లల తుదకుఁ జీవింపఁజేయు
భావిభాగ్యోదయంబునఁ బార్థివుండు.

గీ॥ పామరులు చెప్పికొనునట్లు పాడుపిల్లి
గురువుగాఁ జన్నెపులికిఁ దచ్చరిత మేను
నుడివినాఁడను విరివిగాఁ గడకునీకు
సందియముతీరుఁగాక యజాతవైరి.

ఉ. తానుగ నీబిడాల చరితం బొకసారి పఠించెనేని న
వ్వానికిఁ గల్గఁబోదు పదివత్సరముల్ చనుదాఁక మూషక
ప్రాణహరాననంబుదయ కాలమునం గనుదోస మెన్నఁడెం
దైననుఁ బోవఁ బిల్లి యెదురైన దోసంగును లేదు వానికిన్.

ఇది,
శ్రీశతావధాని వేలూరి శివ
రామశాస్త్రి ప్రణీతంబగు
బిడాలోపాఖ్యానము.

సంపూర్ణము.

కోకిల కాకము.

శా. ప్రాతఃకాలము వాయసంబుపణినా పత్యోక్తశాస్త్రంబులోఁ
దాతజ్స్థానులు సెప్పఁడెవ్వియను చం దంబొప్పఁగాఁ గాకా యనన్
జాతుర్యంబలరార నుత్తరము వి స్పష్టంబుగాఁ గోకిల
వార్తంబిచ్చెఁ సుహీతు హీయని గృహారామప్రదేశంబునన్. 1

శ్రీ నా థుఁ డు.

గీ. బలునకుమఱంది ; కృష్ణుని బావ ; జెట్టి
యు నగు భీమునకోడి సుయోధనుండు
ధైర్యమును గోలుపోయి యొద్దానడాఁగి
నాఁడో యదియొందు ద్వైపాయనహ్రదంబు. 2

గీ. ఆమడువుచెంత నీరసంబైన చింత
కొమ్మపైఁ గూరిమ్మైఁగులాయమ్మొకండు
గట్టుకొనియందుఁ బలుగాకి కాకియొకటి
లాతికవులొకకొన్ని గొల్వఁగవసించు. 3

ఆంధ్రభారతీనిలయము,
APR 28 1911
చేబ్రోలు. గుంటూరు జిల్లా.

క. కాకవులునాఁడు నాఁడును
నీకంఠస్వరము వ నీయంబని త
న్నెకొనియాడఁగ నది నిజ
మే కదె యని తలఁచి వాయసేశ్వరుఁడెగయున్. 4

గీ. క్రమముగా గర్వమధికముగాఁగ గాయ
కోత్తముఁడ నేనటంచు నూరూరఁ దిరుగు

కాకి పలుగాకి మూఁకలఁ గలసిమెలసి
కడకు గాయకబిరుదము గట్టుకొనియె. 5

సీ. ఒకసారిపొగరెక్కి శుకశారికాదులఁ
గయ్యంబునకుఁబిల్చుఁ గాలుద్రవ్వి
యొకమాఱు కాకవిప్రకరంబు తనతీరు
వినుతింపమత్తిల్లు విఱ్ఱవీఁగి
యొకవేళ వెడఁగుబాలకులు గాలికి ముప్వఁ
గట్ట మిన్నులుముట్టు గంతువైచి
యొకనాఁడు తనపాటలకు మెచ్చు పక్షులఁ
జేరి "కా" యని కూయు నోరుదెఱచి

గీ. వేఱొకప్పుడు తనరూపవిభవమెల్ల
వారుఁగనుఁగొని యచ్చెరుపాటునొందఁ
దలఁచి పటపట ఱెక్కలు దులుపుకొనుచు
నెక్కయెండినచెట్టుపై నెక్కినిక్క. 6

ఏకడకు నేగినప్పుడో
రాకొమరుల సౌధశేఖరంబులవ్రాలుం
గాకవికటంబుగా మన
కాకేశ్వరుఁడంతమాత్ర గరుడుండగునే? 7

చ. కొలఁది యెఱుంగలేని యెల కోయిల యొక్కఁడు వాయసేశ్వరు
న్వలఁతియకాఁదలంచి తనవారలఁజీరికిఁగొక ముద్దుగాఁ
బలుకునదయ్యు గానమునఁ బాండితి నెక్కుడు సంగ్రహింపఁగాఁ
దలఁపునఁజేసి వాయసపదంబునకేగె ముదంబుపెంపునన్. 8

ఉ. జ్ఞానములేని వాయసుఁడు గాయకుఁ డంచుఁ దలంచి వానితోఁ
గానమునభ్యసింపఁగఁ బికంబనభిజ్ఞత నేగుదేరఁగాఁ
దానునుగాయకుండనని తత్త్వముమార్పడఁజేసి దానికిం
గానముసెప్ప సిద్ధపడెఁ గాకము లోకమువారు నవ్వఁగన్. 9

క. లోకోత్తరమగు గానము
కోకిలడింభకము చదువుకొనవచ్చుట నెం
తోఁ కులుకుచు మన్నించెను
గాకిగుణం బెవ్వఁడేని కాదనఁగలఁడే. 10

గీ. దినదినము వేఁతకై దేశదేశములకుఁ
జనుచుఁ గలవారి ముంగిళ్ళఁ గునికిపాట్లు
పడుచునుండిన విడువక భక్తితోడఁ
గొలుచుఁ గోయిలవిద్దెపైఁ గలుగుపేర్మి. 11

ఉ. గొప్పకు నెందుఁబోయినను గోయిలఁ దోకొనిపోవుగాని దా
నెప్పుడుఁ బొట్టకూటికొఱకే తిరుగాడుచునుంట నేమియున్
జెప్పదు కాకి కోయిలకుఁ, జెల్లి యొకప్పుడు సెప్పఁజూచినన్
జప్పనికూతదక్క సరసంబగు పల్కొకఁడైన రాదుగా. 12

గీ. ఎన్నటికినైనఁ జెవులకు నింపు నింపు
నొక్కపలుకేని తెలుపదొకో యటంచుఁ
గోకిలము పుట్టెడాసతోఁ గొలిచెఁ గాని
యెప్పటికి దానికోర్కి యీడేఱదయ్యె. 13

క. ఎఱుగదు పికపోతము దన
గురువునకుం గలుగు విద్య కొలఁదిఁ బసితనం

బరిగిన పిఱుందనే య
త్తెఱఁగంతయు దానికొయ్యఁ దెలియఁగనయ్యెన్. 14

గీ. కాకి వైఖరి మనమెఱుంగనిది కాదు
కాకిగానము క్రొత్తదిగాదు మనకు
గండుగోయిలపిల్ల యకాలమందుఁ
బసితనంబాటఁ దెలియక భంగపడియె. 15

గీ. చాలకాలంబువిసిగి వేసారి తుదకుఁ
గాకవికి గానతనమెట్లు గలుగుననుచుఁ
దెల్లమగుటయు మిత్రులఁ జింతిల్లి పికము
కాకమునువీడి తనవారిఁ గలసిచెలఁగు. 16

గీ. అంతఁ గోయిలపిల్ల వసంతకాల
మవతరింప రసాలమునధివసించి
సరసులెల్లరుమెచ్చ స్వజాతి సులభ
మయిన గానంబు కర్ణపేయంబుసేయ. 17

ఉ. కోయిలపిల్ల మేలు తనకున్ లభియింపక యుంటఁజేసి య
త్యాయతమానసూయహృదయంబుఁ గలంపన హర్నిశంబు న
వ్వాయసమూర్తి భూమిఁగలవారికిఁ గోయిలపాటఁ జేఁదుగాఁ
జేయుతలంపునం జెవులు చిల్లులువోవఁగఁ గూయునీగతిన్. 18

గీ. విబుధవరులార! కోయిలపిల్లపాట
కర్ణపరుషంబు; మున్నునాకడనె విద్య
నేర్చె; దీనికొకింతయేనేరుపు; కల
కంఠములు గౌరవార్హములు "కావుకావు". 19

గీ. చాలఁగాలమునుండి ముచ్చటఁగఁబాడు
కాకములసొమ్ము గానము ; గాని మొన్న
మొన్న నాయొద్దనేరుచుకొన్న పికము
కలరవమ్ములు మధురముల్ "కావుకావు". 20

గీ. కాకియోర్వఁగలేక యిక్కరణినెపుడు
"కావుకా"వని కూయునకానిధరణి
నెఱుఁగరొక్కొ కలకంఠమునెల్ల వారు
వినరొక్కో దానిగానము వీనులార. 21

క. కాకము దనకొకగురువని
యేకోయిల సెప్పునైన నేమియసూయం
జేకొని పికముంగాకం
బేకరణినొ నిందలాడ నేతలపోయున్. 22

గీ. కాకియొకనాఁడు కోయిలకడకువచ్చి
ఓరి! పికపోత! నీగర్వమధికమయ్యె
తొల్లి గానంబునెల్ల నాతోడఁ జదివి
కృతమెఱుంగవు నీకింత కేరడంబె?. 23

క. అంచుంగించుదనంబునఁ
జంచువుఁగదలించి వాయసముదన్నున్ యో
చించిన నెజ్జటికముఁ బ్రచు
రించెదనని కోకిలమ్ము రేపున్ మాపున్. 24

ఉ. తేఁకువగల్గువాఁడు పరదేశములం జరియించువాఁడతి
శ్లోకుఁడు వేఁపపండ్లుఁదిని చొక్కెడుకాకవి సార్వభౌముఁడే

నాకుగురుండు నమ్ముఁడనిరన్ మనకోకిల పాక మేలొకో
లోకమువారు నమ్మరదిలోపము కాదుగ వారిబుద్ధికిన్. 25

ఉ. కాకము గాయకుండఁట పికంబునకుంగురువంట తన్ను సు
శ్లోకులలోనవాకొననిలోపము కోయిలపిల్లదంట తా
నేకడుధర్మవర్తియఁట యిద్ధగుణుండఁట వింటిరయ్య! యీ
సాకులటంచుఁ జెప్పుకొనసాగిరిలోకులు వింతవింతగన్. 26

క. కోయిలకుంగురుఁడను నే
నేయని యెప్పుడునుజాటు నెల్లెడలంగా
నీయేరును బాటింపమిఁ
బాయని రోసమునఁగలఁతవడు వాయసుఁడున్. 27

క. ఈయున్నతజేనిగండుం
గోయిలకాకముననుంగుఁ గొంగంగని యెం
దోయొత్తిలినగెనఁటనది
యే యొకరంధ్రముగవిగ్రహింపఁగఁదోడఁగెన్. 28

ఉ. కోకిలమట్లుకయ్యమునకున్మదిగోల్పదు ముద్దులొల్కఁగా
వాకొని యెల్లలోకులను వశ్యులఁజేసినదయ్య; నెప్పుడో
కాకమునొద్దనొక్కపరి గానమునేర్వఁగఁబోయియుండుటన్
గాకికిఁ గోకిలమ్మునకుఁ గయ్యము తియ్యము గాకయుండుటన్. 29

క. అదికారణమ్ముగాఁ ద
న్నెదురఁగ లేదనితలంచెనేమోఁ కాకం
బొదిగి పికకూజితమ్ముల
వెదకి వెదకి చూపసాగె వెఱ్ఱిదోసంగుల్. 30

చ. ఎఱుఁగదుగాక కాకమొకయించుక యేనియు నాత్మశక్తి; వా
దెఱవ నపస్వరంబులుగ దేతనకుం బొడసూపు! గాయకో
త్తరకలకంఠనాదమునఁ దానును దప్పులువట్టఁజూచినన్
గరుసగునేవికస్వర పికస్వర మెవ్వరికేని యంతలోన్. 31

క. కాకమొకవక్త కోయిల
మూకంబని మదిఁదలంచు మొఱకులఁదెలుపన్
లోకోత్తరమగుఫణితిని
కోకోయనికూయసాగెఁ గోకిలమంతన్. 32

ఉ. చేసెడుచేఁతయుత్తములచిత్తము నుత్తలపెట్టుచుండుటం
గూసెడుకూఁత కర్ణములకుం బరుసంబుగఁ దాఁకుచుండుటన్
వాసియువన్నెయుంగలుగువారలు "హూ"షనిపాఱఁదోలినన్
నాసరివారు లేరనియె నమ్మునువాయసుఁడేమి సెప్పుదున్ ?. 33

కొంగొంగురనుచుఁ గూసెడి
కొంగను ముంగిళులమెలఁగు కొంచెపుఁగాకిన్
బంగారు పంజరమ్మున
సింగారింపఁగ నెవండుచిత్తముఁ గొలుపున్. 34

కో కి ల కా క ము.

తెలిసినతాను గానమును దెల్పినదేయగుచోఁ
గొలువకయున్న దోసమది కోయిలపిల్ల దెకా
తలఁపఁగరానికూఁతలను దత్త్వమెఱుంగక కో
కిలమునుదూఱివాయసము కీరితిఁజెందునోకో ? 35

శ్రీపీఠికాపుర సంస్థానవిద్వాంసులు,
వేంకటరామకృష్ణకవులు.

టీక.

(2) బలునకు=బలరామునకు.

(3) కులాయమ్ము=గూడు, కవులు=జలపక్షులు.

(4) కాకవులు (కాక+వి) కాకిపిట్టలు.

(8) కొలది=పరిమితి, ఎలకోయిల=చిన్నకోయిల, వలతి=నేర్పరి.

(14) పికపోతము=కోయిలపిల్ల, ఒయ్యన=తిన్నగా.

(18) వాయసమూర్తి=కాకవ్యక్తి.

(19) కలకంఠములు=కోయిలలు.

(23) కేరడము=ఉపేక్ష.

(25) కోకిలపాకము=కోయిలపిల్ల.

శతప్రాసము.

ఆంధ్రభారతీనిలయము,
APR 28 1911
చేబ్రోలు, గుంటూరుజిల్లా.

చంపకమాలిక — భారతము.

సిరి మన రావు సూర్యనృప ♦ శేఖరు నింట వసించుఁగాత సు
స్థిరముగఁ; దత్ప్రభుప్రజ ము ♦ దంబును జెందెడుఁగాతఁ; దత్కృపా
భరితులు పూర్ణ (కాములయి) ♦ భాసిలుచుందురుగాత; భూస్థలిన్
బురి దగు హాస్తినాఖ్య; (ద్విజ ♦ ముఖ్యులు శూద్రులు మింతురచ్చటన్
దరువుల నీడల న్నిలిచి ♦ తామరసాక్షులు పాడఁ; బంచమ
స్వరములఁ గూయఁ గోయిలలు ♦ చల్లని తెమ్మెర వీవ (మొల్ల) న
ప్పురమున నేత్రపర్వములు ♦ పూవులతోఁటలు మీఱు నెంతయున్
గరు లరదంబు లశ్వములు ♦ గాల్బలముల్ దనరారు నప్పురిఁ
బరయికఁ జంద్రవంశభవుఁ ♦ డా ధృతరాష్ట్రుఁ డనంగ ఱేఁడు భా
స్వరగతి నేలు నా నృపుని ♦ సద్గుణము ల్గణియింపఁ బన్నగే
శ్వరునకు నైన శక్యమె? ని ♦ జం! బతఁడేమని చెప్ప సూర్యభూ
వర! యతథోక్తులం బలుకు ♦ వారల (జారులఁ జోరు) లన్ మదో
ద్ధురులయి (యొల్ల వేళఁ) బర ♦ దూషణముం బొనరించువారి నా
దరమున గారవింపఁడు బు ♦ ధప్రకరంబుల మెచ్చు (నెంతొ) స
చ్చరితుల నెంచు దీనుల వి ♦ చారము సూడనిఁ బాడఁజేయు నా
నరవరు—సద్గుణంబుల వి ♦ నంగను నీకును జెప్ప నాకు ని
త్తఱి నదియెంతయేనియు ము ♦ దంబగుఁగాని; నృపాల! గ్రంథవి
స్తర మగునింక ముందటికి ♦ థన్ వచియింతు వినంగదయ్యా! యా

పరిబృఢుఁ డోర్వ్వమైఁ దనదు ♦ (బాహుబలంబు సెలంగ) నేలుఁ
ధర ; నెడఁబాండురా జనెడు ♦ దమ్ముఁడు దోడ్పడుచుండు నంత నం
తరమున నొక్కనాఁడు (కడు) ♦ దర్పము మీఱఁగఁ బాండురాజు భీ
కరముల దుష్టసత్త్వములఁ ♦ గాఱియవెట్టఁగఁ గాన కేగి (బి
త్తర) మగు నేణరూపమున ♦ దారను గూడి రమించు కిందమున్
బరమతపోనిధిం దనదు ♦ బాణముచే హతుఁ జేయ నాతఁ డు
త్త్వరఁ దన ప్రాణము ల్విడుచుఁ ♦ దాపముతో నృపు జూచి యిట్లు క
క్కరముగ శాప మిచ్చె "ననుఁ ♦ గాడఁగ నేయుటఁజేసి కామసం
గరమున నీవు నీ సతి సు ♦ ఖంబుగ నుండినయప్డు పంచతం
బొరసెద" వంచు శాపహతిఁ ♦ బొక్కి విభుండు విరక్తచిత్తుఁడై
తరుణులతోడ నా వనప ♦ దమ్మున మానులఁ గొల్చుచుండఁగా
ధరణిపయిన్ వసంత మవ ♦ తారము నెత్తె జను ల్నుతింపఁగా
నరుదుగ వృక్షము ల్లతలు ♦ నాకులు (రాల్చి చిగిర్చెఁ) గోయిలల్
బొరిఁబొరిఁ గూయసాఁగెఁ బ్రతి ♦ పుష్పవనంబునఁ గంతుమ్మైదల్
దిరిపము నెత్తఁగాఁ దోడఁగెఁ ♦ దేనియకై యొకరీతిఁ బాడుచుం
గరముల వీవన ల్విడువఁ ♦ గా నెడ మీాయని యట్టి యామనిన్
సరసిజపత్త్రిముల్ గనులు ♦ చంద్రుఁడు మో (ము;హారంగు పైఁడి) బొం
గరము లురోజముల్ గళము ♦ కంబువు నొక్కులు వడ్డచిన్నిముం
గురులును దేఁటిత్రెక్కలును ♦ గోమలతం దులఁదూఁగు మాద్రి ; చి
త్తరువగు నామనోహరతఁ ♦ దామరచూలికి నైనఁ జెప్పఁగాఁ
దర మనరానియట్టియది ♦ తన్విదరిన్ గనరా మనోభ నా
తురుఁడయి పాండురాజు తమి ♦ తోఁ గవుగింటను గూర్చి పూర్వవి
ల్దోర దురమందుఁ దీరుటయుఁ ♦ దోడనె కిందముశాపశక్తిచే
మరణముఁజెందె నయ్యెడల ♦ మాద్రియు దుఃఖపరీతచిత్త యై

కరహ..ను "కుంతి కుంతి" యని ♦ క్రందనముం బొనరింప నంత నా
పె రయముతోడ వచ్చి పతి ♦ పృథ్వీ మృతుండయి (యుంటఁజూచి) చె
చ్చెర నిటు పల్కె మాద్రి! కటా ♦ చెట్ట యొనర్చితి వయ్యో! భర్త ని
ష్కారుణతఁ జంపివైచితివి ♦ గా యని యేడ్వఁగ నంతయుఁ సవి
స్తరముగఁ దెల్పి మాద్రి పతి ♦ శయ్య నొనర్చెను సాగుమానముఁ
బరమమునుల్ తపోధనులు ♦ భవ్యులు కుంతిని శోకవిహ్వలన్
హాటువగు దేవతాంశముల ♦ నచ్చటఁ బుట్టిన పాండుపుత్త్రులన్
గరిపురి కంపి రచ్చటను ♦ గౌరవపుత్త్రులతోడ వారలున్
మురువగు విద్యలం గురులు ♦ మోదముతోఁ దెలుపంగ నేర్చుచో
నరయక ధార్తరాష్ట్రుఁడు మ ♦ హాబలు వాయుతనూజు, నర్జునున్
నిరుపమచాపశక్తిఁ గన ♦ నేరక భీమున కోగిరమ్ములో
గరళముఁ బెట్టె నాతఁడును ♦ గానక మెక్కెనుగాని యా వృకో
దరునకు జీర్ణమయ్యె వెత ♦ థంబుగ వారల యత్న మీగతిన్
బరుసములైన మార్గములఁ ♦ బాములఁ బెట్టియు వారి శక్తి క
చ్చెరువడి కర్ణముఖ్యులను ♦ జేరి విరోధము లెంచుచుండినన్
సరసులు గానఁ బాండవులు ♦ సైఁతురు ధర్మపరీతచిత్తులై
యురక వసించినన్ శకుని ♦ యుఁ ధృతరాష్ట్రసుతుండు వారలే
వురకును వారి యాల్ ద్రుపద ♦ పుత్త్రికి నెగ్గుఁదలంచి చూడన
బ్బర మగు మాయజూదమును ♦ బన్ని యుధిష్ఠిరు నాడఁ బిల్చి యం
దరమర నోర్చి వారల మ ♦ హాటవికిం బనుపంగ వారు ని
బ్బరపు రెండునుం బదియు ♦ వత్సరముల్ మును లాదరింపఁగా
పురుచిరలీల నుండి యటఁ ♦ జోద్యముగా నెరు లెవ్వరైనఁ ద
మ్మెఱుఁగక యుండ వత్సరము ♦ నేకము వ్రావఁగఁ జేసి పిమ్మటన్

హరిఁ గరుణామయుం దమకు ♦ నా ధృతరాష్ట్రకుమారపాళికిన్
సిరియుఁ గులంబు నిల్చు గతిఁ ♦ జెల్మియొనర్పఁగఁ గోరియుంపఁగా
నురువడి ధార్తరాష్ట్రుఁడు మ ♦ హోగ్రతఁ గృష్ణుని గట్టఁజూడఁ గ్ర
చ్ఛలఁ నది యంతయుం దెలిసి ♦ చక్రియు వారిఁ బరాభవించి క్ర
మ్మఱఁ జను దెంచి వారికి స ♦ మస్తము సిక్కమ చెప్పఁ బాండవుల్
కరిపురనాథుతోఁ గలసి ♦ కయ్యము సే (సిఘనుండు) భీష్ముఁడున్
గురుసుతముఖ్యదేశికుఁడు ♦ కుంభభవుండును మేటి కర్ణుఁడున్
గురుమతి శల్యుఁడున్ మొదలు ♦ ఘోరపరాక్రము లైన వారి నే
ర్తెఱఁ బరిమార్చి యెంతయును ♦ దేజ మెలర్ప వెలింగి రంతటన్
జిరము నృపాలధర్మములు ♦ చెప్పిన భీష్ముని యాజ్ఞఁ బార్థుఁ డ
ధ్వరము లొనర్చి కిల్బిషముఁ ♦ బాసి యశంబు గడించె నాగనిన్
బరులను గెల్చి మిత్రులును ♦ బంధుజనంబులు సంతసింపఁగా
గురుకరుణాంతరంగుఁ డయి ♦ కోవిదసత్కరు నురక్తుఁ డై
దురితవిదూరుఁ డై వివిధ ♦ దుష్టభయంకరుఁ డై ప్రవృద్ధ వీ
రరసనిధానమై యతఁడు ♦ రాజ్యము సేయుచునుండె నాతఁడీ
ధరణిని గాచుచున్నపుడు ♦ దారులుగొట్టెడువారు లేరు ; కా
వరమున నన్యకామినులఁ ♦ బైకొనువారలు లేరు ; దీనులై
తిరుగుచునుండువారలును ♦ దేవునిమ్రొక్కనివారు లేరు త
త్పరులయి నిందలాడెడు న ♦ తజ్ఞులు లే రధిరాజభక్తి లే
క రహిఁ జరించు మానవులు ♦ గానఁ గరారు వేకహీన లై
నెఱవిడి భర్తలం దెగడు ♦ నీరజనేత్రలు గానరార యం
దఱుఁ బరమేశుఁ గొల్చెడు బు ♦ ధస్తవనీయచరిత్రు లందఱున్
బరమపవిత్రవర్తనులు ♦ భవ్యయథార్థలసద్వచోధురం
ధరులగువార లందఱును ♦ ధర్మమతుల్ నృప! యేమిచెప్పుదున్

ఎవఁడ నెల్లకాలమును ♦ బాడినదే మఱిఁ బాడుచుండు దా
సరుల విధంబుఁ గైకొనక ♦ చక్కనిపింత లొనర్ప నెంచి వే
గిరపడుచుంటి నీగతిని ♦ గీర్తివిశాల! వినంగదయ్య! యి
ట్లిరవుగఁ గొన్ని పాదముల ♦ నే మును గబ్బము తాత సెప్ప స
బ్బురపడి తత్సభాస్థలిని ♦ బోరన గద్దియ డిగ్గి గండపెం
డెరమును గృష్ణరాయఁడు తొ ♦ డిగె నృపపుంగవ! నా కవిత్వ మా
తెలుఁగునఁ గర్ణపేయముగఁ ♦ దీయఁగ నున్నదొ? లేదొ? కాని కీ
ర్తిరమణ! యంతకంటెఁ బలు ♦ రెట్టులు నీసభఁ జెప్పినాఁడ ని
ప్పరుసునఁ దత్ప్రసంగముగఁ ♦ బల్కుట నీ విటు సేయుమంచు నే
నురవుగఁ జెప్పుచుంటినని ♦ యూహ యొనర్పకుమయ్య! భూపురం
దర! బహుధాప్రసంగవశ ♦ తన్ వచియించితి నట్లు భూపతీ!